
APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్
నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

04-04-2026
శనివారం
హైదరాబాద్
సంపుటి: 17 I సంచిక: 161
పేజీలు: 04 I వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్
FOLLOW:
https://epaper.expresstelugudaily.com



## పుదుచ్చేరిలో మోదీ భారీ రోడ్‌షో..

2



తెలంగాణ బ్యూరో: 2047 నాటికి తెలంగాణ దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్ సీసీలోని నోవాటెల్‌లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో పాల్గొన్న సీఎం టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ ఏలోనే ఉందని లఅన్నారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు. నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.

## వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు
# గొప్ప చరిత్ర

### టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం

- 2047 నాటికి టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణ
- గ్రీన్ టెక్స్టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తాం
- తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగంకావాలి
- పర్యావరణ పరిరక్షణ మా అత్యున్నత ప్రాధాన్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హైదరాబాద్‌లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ప్రముఖులు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** 2047 నాటికి తెలంగాణ దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్‌సీసీలోని నోవాటెల్‌లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్2026లో పాల్గొన్న సీఎం టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ ఏలోనే ఉందని అన్నారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు. నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్‌ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.

**అభివృద్ధి కోసం కలిసిరండి**

టాలీవుడ్,

మిగతా2లో...







## గజ్వేల్ నుంచైనా పోటీ చేస్తా

### మా ప్రథమ శత్రువు కాంగ్రెస్.. మా పోరాటం ఆ పార్టీపైనే..

- బీఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని డబ్బులు నా దగ్గర లేవు
- ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్రెడ్డి హైదారబాద్ను ఆగం చేస్తున్నారు
- ఆవిర్భావ సభకు ఇతర పార్టీల నేతలను ఆహ్వానించడం లేదు
- మహిళా రిజర్వేషన్లు మాకు, మా పార్టీకి గొప్ప అవకాశం
- ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి
- ఫీజుల దోపిడీని ప్రోత్సహిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుంది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2

## ఒక్కో గిరిజన కుటుంబానికి
# ఆవు, గేదె ఇస్తాం

- కాంగ్రెస్ అసోంను చొరబాటుదారులకు కేంద్రంగా మార్చింది
- మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే చొరబాటుదారులను అరికడుతుంది
- గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తుంది
- గిరిజనుల సంక్షేమం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు
- ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోడీ, అసోం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు
- అసోం ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులను అరికడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. అలాగే చొరబాటుదారులను అసోం నుంచి వెనక్కి సంపుతుందని వెల్లడించారు. గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక పెద్ద డెయిరీని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఒక అవు, ఒక గేదెను ఇస్తుందని స్పష్టం చేశారు. అసోంను

మిగతా2లో...



## స్థలం లేకున్నా ఇల్లు..

- అపార్ట్‌మెంట్ మోడల్‌కు శ్రీకారం
- స్టిల్ట్ ప్లస్ 9 నుంచి జీ ప్లస్ 3 వరకు బహుళ అంతస్థుల నిర్మాణాలు
- హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రాజెక్టులకు ప్రణాళిక
- ఎల్ 2 జాబితాలోని పేదలకు ప్లాట్ల కేటాయింపు
- శిథిల కాలనీల కూల్చివేతతో కొత్త ఇళ్ల నిర్మాణం
- హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రణాళిక

2

## ఆరు గ్యారంటీలు అమలెక్కడ రేవంత్

- రుణమాఫీ ఎక్కడ పూర్తయిందో చూపించు
- ఎస్టీల భూములు లాక్కుంటూ కేరళలో గొప్పలు చెబుతావా?
- రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్
- ఎస్సీ, ఎస్టీలకు హామీలు అమలు కాలేదు
- ఫుట్ బాల్ ఆడుకోవడానికి రూ. 100 కోట్లు ఖర్చు చేశావ్
- అందాల పోటీలకు నిధులుంటాయ్.. ఎస్టీల అభివృద్ధికి నిధులు ఉండవా..?
- ముఖ్యమంత్రి రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం
- కొడంగల్‌లో మాజీమంత్రులతో కలసి పర్యటన



2

## 20 ఏండ్లు అధికారంలో ఉంటాం

- బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడమే లక్ష్యం
- కాంగ్రెస్‌లో 70 శాతం జిల్లా అధ్యక్షుల పదవులు వారికే
- ప్రభుత్వాలు కాదు.. పార్టీయే శాశ్వతం
- బీఆర్ఎస్ లేవదు.. బీజేపీ రాదు
- టీ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అట్టడుగు వర్గాలకు న్యాయం చేసేందుకే కాంగ్రెస్ పార్టీ పుట్టిందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో 70 శాతం జిల్లా అధ్యక్షుల పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలే పొందాలని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యకర్తలు కష్టపడితేనే అధికారంలోకి వస్తామని.. ప్రభుత్వాలు శాశ్వతం కాదని, కాంగ్రెస్ పార్టీయే శాశ్వతమని ఆయన పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ మేరకు కార్యకర్తలు, నేతలను ఉద్దేశిస్తూ కీలక ప్రసంగం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు జైళ్లకు పోయారని, దెబ్బలు తిన్నారని, అన్ని కష్టాలు ఎదుర్కొన్నారని మహేశ్ గౌడ్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల కష్టం ఫలితంగానే నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

మిగతా2లో...

# ఆరు గ్యారంటీలు అమలెక్కడ రేవంత్

**కొడంగల్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆరు గ్యారంటీలు అమలెక్కడ రేవంత్ రెడ్డి అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తారు. ఎస్టీల భూములు లాక్కుంటూ కేరళ ఎన్నికల ప్రచారంలో గొప్పలు చెబుతావా అంటూ మండిపడ్డారు. కొడంగల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ ఎస్టీల భూములు లాక్కుంటూ కేరళకు వెళ్లి గొప్పలు చెబుతావా..? రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. నీ సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఏ ఊర్లో రుణమాఫీ పూర్తయిందో చూద్దాం రా అన్నారు. పాలమూరు ప్రాజెక్టును పడుకోబెట్టి కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు తెస్తున్నావు అన్నారు. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అని తేలిపోయిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని కార్పొరేషన్లకు నిధులివ్వలేదన్నారు. శుక్రవారం కొడంగల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి హరీష్‌రావు రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాజీమంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ఇతర మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ కొడంగల్ ప్రాంతంలో గిరిజనులు ఆత్మగౌరవంగా భావించే లోకామసంద్ మహరాజ్ బావోజీ దేవాలయానికి గతంలో కనీసం వాగు దాటి వచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. నరేందర్ రెడ్డి కృషితో నాటి సీఎం కేసీఆర్ రూ. 8 కోట్లు ఇచ్చి వాగుపై బ్రిడ్జి నిర్మించారని తెలిపారు. కేసీఆర్ మరో రూ. 80 లక్షలు గుడి కోసం రూ. 50 లక్షలు బంజారా భవన్ కోసం కేటాయించారని చెప్పారు. లంబాడా పోరాట సమితి దశాబ్దాలుగా కొట్లాడినా కిరణ్ కుమార్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి వారు పట్టించుకోలేదన్నారు.



**ఎస్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి**

3100 గిరిజన గూడెంలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ గారిదేనన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా జరిపించింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచామని ఆరు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామని తెలిపారు. మార్కెట్ కమిటీల్లో వైన్ షాపుల కేటాయింపుల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. కొడంగల్ తండాల్లో ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆడబిడ్డల కోసం డిగ్రీ కాలేజీలు తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటి వరకు లంబాడీలకు మంత్రి పదవి లేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎస్టీ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ. 2730 కోట్లు చూపించి ఖర్చు చేసింది కేవలం రూ. 52 కోట్లు మాత్రమే అన్నారు. రెండున్నరేళ్లలో ఒక్క ఎస్టీకి రూపాయి సాయం అందలేదన్నారు. ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం లేదన్నారు. సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ. 100 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి విడుదల చేయలేదన్నారు.

**ఫుట్ బాల్ ఆడుకోవడానికి రూ. 100 కోట్లు ఖర్చు**

మనుమడితో ఫుట్ బాల్ ఆడుకోవడానికి రూ. 100 కోట్లు ఖర్చు చేస్తావు క్యాంప్ ఆఫీసులు కట్టుకోవడానికి అందాల పోటీలకు పైసలు ఉంటాయి కానీ ఎస్టీ కార్పొరేషన్‌కు ఎస్టీ విద్యార్థులకు ఇవ్వడానికి పైసలు లేవా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఓట్లప్పుడు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అన్నావు అధికారంలోకి రాగానే కొడంగల్‌లో ఎస్టీల భూములే లాక్కుంటున్నావా అన్నారు. జైళ్లలో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తావా ఇదేనా నీకు ఎస్టీల మీద ఉన్న ప్రేమ అన్నారు. ఇక్కడ చేసిందేమీ లేదు కానీ కేరళకు పోయి తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశాం అని పెద్ద డైలాగులు కొడుతున్నావు అన్నారు. తెలంగాణలో ఏ గ్యారెంటీలు అమలు చేశావు రైతు రుణమాఫీ చేశావా మహిళలకు రూ. 2500 ఇచ్చావా రైతు భరోసా పెన్షన్ పెంపు తులం బంగారం స్కూటీలు ఏవి ఇచ్చావు అని ప్రశ్నించారు. అసెంబ్లీలో మీ ప్రభుత్వమే 16 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఒప్పుకుందని మీరు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని తేలిపోయిందన్నారు.

**నీ గడ్డ మీద నుంచే సవాల్ విసురుతున్నా..!**

నీ సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచే సవాల్ విసురుతున్నానని ఏ ఊర్లో వంద శాతం రుణమాఫీ జరిగిందో చూద్దాం రా అన్నారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టావు గత యాసంగి బోనస్ ఎగ్గొట్టావు ఈ యాసంగి కూడా ఎగ్గొడతావు అన్నారు. కల్యాణ లక్ష్మి రావడం లేదన్నారు కేసీఆర్ కిట్ బంద్ బతుకమ్మ చీరలు బంద్ మోటార్లకు కరెంట్ రావడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడుకోబెట్టావు అన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి నీళ్లు ఇవ్వడానికి చేతకావడం లేదన్నారు. నీళ్లు ఇస్తే ఆ పేరు కేసీఆర్‌కు వస్తుందనే కుట్రతో ప్రాజెక్టును ఆపేశావన్నారు. కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ పేరుతో రూ. 4500 కోట్లు దండుకోవాలని చూస్తున్నావన్నారు. ఈ లిఫ్ట్ ద్వారా తక్కువ ఎకరాలకు మాత్రమే నీళ్లు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కమీషన్ల కక్కుర్తి ఆపి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# స్థలం లేకున్నా ఇల్లు..

- అపార్ట్‌మెంట్ మోడల్‌కు శ్రీకారం
- స్టిల్ట్ ప్లస్ 9 నుంచి జీ ప్లస్ 3 వరకు బహుళ అంతస్థుల నిర్మాణాలు
- హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రాజెక్టులకు ప్రణాళిక
- ఎల్ 2 జాబితాలోని పేదలకు ఫ్లాట్ల కేటాయింపు
- శిథిల కాలనీల కూల్చివేతతో కొత్త ఇళ్ల నిర్మాణం
- హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రణాళిక




**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** స్థలం లేకపోయినా పేదలకు ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అపార్ట్‌మెంట్ మోడల్‌కు శ్రీకారం చుట్టింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బహుళ అంతస్థుల భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నచోట స్టిల్ట్ ప్లస్ 9, స్టిల్ట్ ప్లస్ 5, జీ ప్లస్ 3 విధానాల్లో అపార్ట్‌మెంట్‌లు నిర్మించాలని నిర్ణయించింది. ఒక్క ఎకరంలో స్టిల్ట్ ప్లస్ 9 పద్ధతిలో 200 నుంచి 220 ఫ్లాట్లు, స్టిల్ట్ ప్లస్ 5లో 150 నుంచి 200, జీ ప్లస్ 3లో 120 నుంచి 150 ఫ్లాట్లు నిర్మించనున్నారు. ప్రతి ఫ్లాట్ 415 నుంచి 500 చదరపు అడుగుల మధ్య రెండు పడక గదులతో ఉండేలా నమూనాలు రూపొందిస్తున్నారు.

**స్థలం లేని వారికి ప్రత్యేక పథకం**

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో స్థలం లేని అర్హులపై ప్రభుత్వం దృష్టి సారించింది. మొత్తం దరఖాస్తుల్లో పెద్ద సంఖ్యలో స్థలం లేని వారు ఉండగా, ఎల్ 2 జాబితాలో ఉన్న వారికి అపార్ట్‌మెంట్‌ల రూపంలో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం స్థలం ఉన్నవారికి మాత్రమే 5 లక్షల ఆర్థిక సాయం ఇస్తుండగా, ఇప్పుడు స్థలం లేనివారికి ఈ కొత్త మోడల్ ద్వారా లబ్ధి చేకూరనుంది. హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే 5 మురికి వాడలు, వాంబే మరియు ఈడబ్ల్యూఎస్ పథకాల కింద నిర్మించి శిథిలావస్థకు చేరిన 12 కాలనీలను గుర్తించారు. ఈ ప్రాంతాల్లో పాత ఇళ్లను కూల్చి జీ ప్లస్ 3 విధానంలో కొత్త భవనాలు నిర్మించనున్నారు.

**జిల్లాల్లోనూ వేగం**

మేడ్చల్ జిల్లాలో 28 ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గుర్తించగా, సంగారెడ్డి జిల్లాలో ఇక్రిశాట్ వద్ద 5 ఎకరాలు, మార్క్స్ నగర్‌లో 6 ఎకరాలు, లక్డారం పరిధిలో 130 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టాలని యోచిస్తోంది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో కూడా ఇదే నమూనా అమలు చేయనుంది. స్టిల్ట్ విధానంలో నిర్మించే భవనాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌ను వాహనాల పార్కింగ్, వాణిజ్య అవసరాలకు వినియోగించనున్నారు. జీ ప్లస్ 3 విధానంలో మాత్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాస గదులు ఉంటాయి. నగరంలో 20 ప్రాంతాలను అధికారులు ఇప్పటికే గుర్తించారు. ప్రస్తుతం అక్కడ 3 వేల మంది నివసిస్తుండగా, కొత్తగా నిర్మించే భవనాలతో 9 వేల మందికి ఇళ్లు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ పనుల పర్యవేక్షణకు హౌసింగ్ బోర్డు నుంచి ప్రాజెక్టు డైరెక్టర్‌గా అశోక్ చక్రవర్తిని నియమించారు. ఓల్డ్ పాటిగడ్డ, బండ్లగూడ, మాంగార్ బస్తీ, అఫ్జల్ సాగర్ ప్రాంతాల్లో అర్హులతో అధికారులు సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తైన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల గృహప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వేలాది కుటుంబాలు కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నెలాఖరు నాటికి లక్ష్యాలను చేరుకునేలా హౌసింగ్ శాఖ వేగం పెంచింది.

# 20 ఏండ్లు అధికారంలో ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ హయాంలో ఇష్టమొచ్చినట్లు చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టాల్సి వస్తోందని మండిపడ్డారు. బీజేపీ ఎమ్మెల్యేలు సైతం తమ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విద్య, వైద్య రంగాన్ని ముందుకు తీసుకెళ్తోందని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. భవిష్యత్తు మనదే అని.. ఇంకో 20 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.

**వచ్చే ఎన్నికల్లో 100 కు పైగా సీట్లు**

కొమురం భీం చిన్న జిల్లా అయిన ప్రాముఖ్యత కలిగిన జిల్లా.. 20 ఏళ్ల క్రితం కాంగ్రెస్‌కు కంచుకోట..మళ్ళీ ఆ పరిస్థితులు వస్తున్నట్లు అనిపిస్తుంది.. రాహుల్ గాంధీ కేవలం అధికారం కోసం పాదయాత్ర చేయలేదు.. ఎవరి అందాల్సిన ఫలాలు వారికి అందేలా తెలుసుకునేందుకు యాత్ర చేపట్టారు..అట్టడుగు వర్గాలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ లో 70 శాతం జిల్లా అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు అధ్యక్షులు అయ్యారు.. పదవులు పొందారు..గ్రామాలు ఈ దేశం గుండె అని గాంధీ అన్నారు... ఆ గ్రామాలు అభివృద్ధి చెందాలి..దేశంలో దళితులను, గిరిజనులను, ఎస్సీ, బీసీలను గొప్ప స్థానాలు పదవులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో కుల సర్వే జరిగితే మళ్ళీ ఇప్పుడు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చాక కుల సర్వే జరిగింది. జిల్లాలో గతంలో కష్టపడ్డ అందరికీ కాంగ్రెస్ లో సముచిత స్థానం కల్పిస్తాం.. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ 10వేల కోట్లు దాటలేదు.. ఒకే విడతలో 22వేల కోట్లు మాఫీ చేశాం.. సన్న బియ్యం మేమంతా మనమంతా ఈ రోజు తింటున్నాం.. విద్య, వైద్య రంగాన్ని ముందుకు తీసుకెళుతున్నాం.. బీఆర్ఎస్‌లో బావ బామ్మర్దుల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి.. బిడ్డ బయటకు వెళ్ళిపోయింది..కుటుంబానికి న్యాయం చేయలేని వారు ప్రజలకు ఏం న్యాయం చేస్తారు. వచ్చే ఎన్నికల్లో 100 కు పైగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తాం.. ఉమ్మడి ఆదిలాబాద్ లో మొత్తానికి మొత్తం సీట్లు గెలుస్తాం.. కుమ్రంభీం జిల్లాలో ఏ పరిశ్రమలు అవసరమవుతాయో ఆ పరిశ్రమలు స్థాపిస్తాం..భవిష్యత్తు మనదే.. ఈ టర్మ్ మాత్రమే కాదు ఇంకో 20 ఏళ్ళు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

# వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా మార్చుకున్నాయని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరిందన్నారు. సినిమా రంగం తమ ఫ్యాషన్‌ను కూడా తెలంగాణ నుంచే పొందేలా ప్రోత్సహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ మా అత్యున్నత ప్రాధాన్యం. గ్రీన్ టెక్స్టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తాం. యువతకు, ముఖ్యంగా మహిళలకు శిక్షణ అందిస్తాం. సంప్రదాయ ఆలోచనలను ఆధునిక టూల్స్‌తో కలిపి డిజైన్, కట్టింగ్, స్టిచింగ్‌లో ఉపయోగించేలా చేస్తాం. ప్రపంచానికి వ్యాక్సిన్లు, ఔషధాలు అందించిన రాష్ట్రం మనది. ఆపిల్ ఇయర్‌పాడ్స్ కూడా ఇక్కడే తయారవుతున్నాయి. ఇప్పుడు ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ వేదికగా పెట్టుబడిదారులకు పిలుపునిస్తున్నా... మేవ కేవలం ఒక రాష్ట్రం కాదు, విజయవంతమైన భాగస్వాములం. కలిసి ఒక కొత్త భవిష్యత్తును నిర్మిద్దాం. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములవండి... అని పారిశ్రామికవేత్తలకు సీఎం పిలుపునిచ్చారు.

**అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు**

చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహకరిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చెప్పారు. చేనేతలకు తమ ప్రభుత్వం చేతినిండా పని కల్పిస్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తెలంగాణ నేతన్నలు ఉత్పత్తి చేస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు నిర్మిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. తాము ప్రపంచస్థాయి ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యూలర్ హబ్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎంత ఉత్పత్తి చేస్తామని అడగొద్దని ఎంత నాణ్యతతో వస్త్రాలు తయారు చేస్తామో చూడాలన్నారు. ఇక్కడ ఒక ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామన్న ఆయన మేడ్ ఇన్ తెలంగాణ అనేది కేవలం లేబుల్ మాత్రమే కాదు అది విశ్వసనీయతకు, నైతిక శ్రమకు భరోసా అని చెప్పారు. చేనేత పరిశ్రమ ఆత్మ దెబ్బతినకుండా తమ ఆర్థిక వ్యవస్థలను వృద్ధి చేసుకోగలమనే భరోసాకు అది ఒక ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్న సీఎం తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.



# గజ్వేల్ నుంచైనా పోటీ చేస్తా

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఎక్కడ నుంచి పోటీ చేయాలనే నిర్ణయం ఇంకా తీసుకోలేదని.. సిద్ధిపేటనే కాకుండా గజ్వేల్ మహిళలకు రిజర్వ్ అయినా అక్కడి నుంచి పోటీ చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవా రం జాగృతి భవన్లో మీడియా సమావేశం అనంతరం ఆమె చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'మా ప్రథమ శత్రువు కాంగ్రెస్. మా పోరాటం ఆ పార్టీపై ...' అని అన్నారు. సిద్ధిపేటలో రేవంత్రెడ్డి, గుంట నక్క మధ్య ఒప్పందం ఉన్నదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని డబ్బులు తమ దగ్గర లేవని చెప్పారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్రెడ్డి హైదరాబాద్‌ను ఆగం చేస్తున్నార న్నారు. పార్టీ ఆవిర్భావ వేదికపై తమ ఎజెండా చెప్తామని.. తమ పార్టీ నాయకులతోపాటు ఉద్యమకారులు వేదికపై ఉండే అవకాశం ఉన్నదని చెప్పారు. ఆవిర్భావ సభకు ఇతర పార్టీల నేతలను ఆహ్వానించడం లేదని, పార్టీ ఆవిర్భావ సభకు ముందు. తర్వాత కూడా జాయినింగ్స్ ఉంటాయని తెలిపారు. తమ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని.. బీఆర్ఎస్ పార్టీ స్లీపింగ్ మూడ్లో ఉన్నదని అన్నారు. మహిళా రిజర్వేషన్లు తమకు, తమ పార్టీకి గొప్ప అవకాశమని తెలిపారు. గోవాలో 25 వేల మందికి ఒక ఎమ్మెల్యే ఉంటే.. మన దగ్గర 7 లక్షల మందికి ఒక ఎమ్మెల్యే ఉన్నారని అన్నారు. ఒక్కో రా ష్ట్రంలో ఉన్న సీట్లలో 50 శాతం సీట్ల పెంపు ఎలాసహేతుకం అవుతుందని ప్రశ్నించారు. రేవంత్రెడ్డి గతంలో మహారాష్ట్ర, బీహారు వెళ్లి ప్రచారం చేస్తే కాంగ్రెస్ ఓడిపోయింద ని. ఇప్పుడు కేరళలోనూ అలాంటి ఫలితమే వస్తుందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీల అమలు గురించి ఆయన కేరళ ప్రజలకు చెప్పడం విడ్డూరంగా ఉన్నదన్నారు.




**ఫీజుల దోపిడీ నుంచి రక్షించాలి...**

ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఒకేసారి 30 శాతం నుంచి 40 శాతం ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తు న్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఇందుకోసం అసెంబ్లీ ప్ర త్యేక సెషన్ నిర్వహించి బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లితండ్రులపై ప్రైవేట్ స్కూల్స్ అడ్డగోలుగా ఫీజుల భారం మోపుతున్నాయని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవటంలో విఫలమైందంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్రెడ్డి ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనేముఖ్యమంత్రి గా ఉండి ఫీజుల నియంత్రణ చట్టం ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్న రేళ్లు అయినా ఇప్పటి వరకు ఫీజుల నియం త్రణ చట్టం తీసుకువచ్చే ప్రయత్నమే చేయలే దన్నారు. విద్యా కమిషన్ చెత్త నివేదిక ఇచ్చిం దని.. ఆ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రైవేట్ స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో ఫీజుల నియం త్రణకు చట్టం చేయాలనే సిఫార్సు మాత్రమే ఆమోదయోగ్యమైనదని తెలిపారు. ఫీజుల దోపిడీని ప్రోత్సహిస్తేబీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని హెచ్చరించారు. కార్పొరేట్. నార్త్ ఇండియన్ స్కూల్స్ ఏర్పాటుతో తెలంగాణ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా కాలేజీల యాజమాన్యాలు ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి కావడం మన ఖర్మ అన్నారు. విద్యావ్యవస్థ ఆగమవుతుంటే కనీసం రివ్యూ కూడా చేయటం లేదన్నారు.

# పుదుచ్చేరిలో మోదీ భారీ రోడ్‌షో..

- ఘనస్వాగతం పలికిన కమలదళం
- ఎఐఎన్ఆర్‌సీ-బీజేపీ కూటమి పక్షాన ప్రచారం
- ముఖ్యమంత్రి రంగస్వామితో కలిసి రోడ్ షో
- హోరెత్తిన 'భారత్ మాతా కీ జై' నినాదాలు
- రెండోసారి కోటలో పాగాకు ప్రయత్నాలు

**నేషనల్ డెస్క్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ)కి మద్దతు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుదుచ్చేరిలో శుక్రవారం భారీ రోడ్‌షో నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, పాండిచ్చేరి హోం మంత్రి ఎ.నమశ్శివాయం సైతం ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. అజంతా సిగ్నల్ పాయింట్, కామరాజ్ విగ్రహంరాజా థియేటర్ సిగ్నల్ మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర గంటసేపు రోడ్‌షో జరిగింది. సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు ముందుకు సాగగా, బీజేపీ కార్యకర్తలు, అల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్స్) కార్యకర్తలు పార్టీ జెండాలతో పెద్దఎత్తున పాల్గొన్నారు. దీనికి ముందు, పుదుచ్చేరి చేరుకున్న ప్రధానమంత్రికి బీజేపీ మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. 'జైశ్రీరామ్' 'భారత్ మాతా కీ జై' నినాదులు హోరెత్తించారు. ప్రధాన కాన్వాయ్‌పై పూలజల్లులు కురిపించారు. పుదుచ్చేరిలో ఎఐఎన్ఆర్‌సీబీజేపీ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారం సాగిస్తున్న తరుణంలో మోదీ రోడ్‌షోతో ప్రచారం మరింత ఊపందుకుంది. ఇటీవల పుదుచ్చేరి బీజేపీ కార్యకర్తలతో వర్చువల్ షోలోనూ మోదీ పాల్గొని వారిని మరింత ఉత్సాహపరిచారు. ఈ ఎన్నికల్లో సీట్ల పంపకాల్లో భాగంగా ఏఐఎన్ఆర్‌సీ 16 స్థానాల్లోనూ, బీజేపీ 10 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నాయి. కూటమిలో ఇతర భాగస్వాములుగా ఉన్న అన్నాడీఎంకే, లాట్చియ జననాయగ కట్చి (ఎల్‌జేకే) చెరో రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.



# ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ చొర బాటుదారులకు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఈ మేరకు అసోం లోని గోల్పారాలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ అసోంను చొరబాటుదారులకు కేంద్రంగా మార్చింది. వారి ప్రభు త్వం అధికారంలోకి వస్తే గిరిజన ప్రాంతాల్లోకి కూడా చొరబాటుదా రులు వస్తారు. వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత చొరబాటుదారులను ఎంపిక చేసి వెనక్కి పంపుతుంది. చొరబాటు దారులందరినీ గుర్తించాం. ప్రస్తుతం సమయం కొంచెం తక్కు వగా ఉంది. మాకు ఐదేళ్ల సమయం ఇవ్వండి. మేము గుర్తించిన చొరబాటుదా రు లను దేశం నుంచి వెళ్లగొడతాం. కాంగ్రెస్ పాలనలో గిరిజన సమాజ అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ రూ.25,000 కోట్లు, నరేంద్రమోద్ ప్రభుత్వం దాన్ని రూ. 1.38లక్షల కోట్లకు పెంచింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడదు...**


కాంగ్రెస్ పదేపదే ఎన్నికల్లో పోటీ చేయడానికి అసోంకు వస్తుందని, కానీ ఇక్కడి గిరిజనుల సంక్షేమం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదని అమిత్ షా ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాయని, కానీ వారు(కాంగ్రెస్) ఒక్క గిరిజన మహిళనూ రాష్ట్రపతిని చేయలేదని అన్నారు. కేవలం ప్రధాని మోదీ మాత్రమే గిరిజన సోదరి ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశారని వెల్లడించారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు వేసి కోకుండా ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) ద్వారా అడ్డుకునే వీలు ఉంటుం దని షా వ్యాఖ్యానించారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అసోం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంపై ఆయన మండిపడ్డారు. "దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల కళ, సంస్కృతి, వంటకాలు, వస్త్రధారణ, సంగీతం, నృత్యాలను ప్రధాని మోదీ ప్రపంచ వేదికపై ప్రోత్సహించారు. ఈ దుధ్నోయ్ నదిని పాల నది అని పిలుస్తారు. అందుకేదీనికి దుధ్నోయినే పేరు వచ్చింది. ఇక్కడ ఒక్క డెయిరీ అయినా ఉందా?, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసోంలో ప్రతి జిల్లాలోనూ ఒక డెయిరీని ఏర్పాటు చేస్తుంది. అలాగే ప్రతి గిరిజన కుటుంబానికి ఒక అవు. ఒక గేదెను అందిస్తుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**వివక్ష లేని పాలనను అందించడానికి ఎన్డీఏ కృషి యూపీ సీఎం**

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేసిందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అలాగే ఎన్డీఏ సర్కార్ సేవా దృక్పథంతో వివక్ష లేని పాలనా ప్రయోజనాలను దేశంలోని ప్రతి పౌరుడికి అందించడానికి కృషి చేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గత పదేళ్లలో అసోం పునరుజ్జీవాన్ని సాకారం చేయడానికి తన నిబద్ధతను చాటుకుందని చెప్పారు. కాంగ్రెస్ తన పాలనలో అసోంలో అరాచకత్వం, బిల్లర్లు, చొరబాట్లను ప్రోత్సహించిందని ఆరోపించారు. తద్వారా అసోంలో పౌరుల భద్రతకు ఆటంకం కలిగించిందని మండిపడ్డారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో యోగి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

# 3 ఫీల్డ్ అసిస్టెంట్ లపై చర్యలకు..
# డిఆర్డీఏకు సిఫారసు లెటర్

- నర్సరీల నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు
- తింసాన్ పల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బి.కృష్ణ, నాగులపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.రాములు
- రుద్రారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర దేవిలను విధుల నుండి తొలగించాలని వికారాబాద్ జిల్లా డీఆర్డీఏ శ్రీనివాస్ కు సిఫారసు లెటర్
- పలు మార్లు హెచ్చరించిన తీరు మార్చుకొని ఫీల్డ్ అసిస్టెంట్లు
- నర్సరీల నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు
- విధుల నుండి తొలగించాలని డీఆర్డీఏకు లెటర్ రాసిన పెద్దేముల్ మండల ఎంపీడీఓ రతన్ సింగ్
- వివరాలు వెల్లడించిన పెద్దేముల్ ఎంపీడీఓ రతన్ సింగ్,ఏపీఓ నర్సింహులు





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నర్సరీల నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఫీల్ట్ అసిస్టెంట్లను విధుల నుండి తొలగించాలని కోరుతూ వికారాబాద్ జిల్లా డీఆర్డీఏ శ్రీనివాస్ కు సిఫారసు చేయడం జరిగిందని పెద్దేముల్ మండల ఎంపీడీఓ రతన్ సింగ్, ఏపీఓ నర్సింహులు తెలిపారు.ఈ అంశానికి సంబంధించి పెద్దేముల్ మండల ఎంపీడీఓ రతన్ సింగ్, మండల ఏపీఓ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం(ఎంజీఎన్ఆర్ఆజీఎస్)లో భాగంగా పెద్దేముల్ మండల పరిధిలోని తింసాన్ పల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా బి.కృష్ణ,నాగులపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎం.రాములు,రుద్రారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఈశ్వర దేవిలు విధులు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ లు పెద్దేముల్ మండల పరిధిలోని వారి గ్రామాల్లో వన నర్సరీల నిర్వహణలో భాగంగా గత సంవత్సరం నుండి చాలా సార్లు అట్టి గ్రామాలకు వెళ్ళి నర్సరీల నిర్వహణను బాగా చూసుకోవాలని హెచ్చరించడం జరిగిందన్నారు.అదే విధంగా మండలంలో ప్రతి బుధవారం జరిగే సమీక్షా సమావేశం నందు వన నర్సరీలు ఏలా చూసుకోవాలో తెలుపడం జరిగిందన్నారు.అయినప్పటికీ ఈ ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు ఏ మాత్రం మారలేదని,వీరి అలసత్వం వల్ల, విధుల పట్ల నిర్లక్ష్యం వల్ల వన నర్సరీల యందు ఉన్న మొక్కలు మొత్తం పూర్తిగా ఎండిపోవడం, పాడైపోవడం జరిగిందన్నారు.ఈ ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ లు తింసాన్ పల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బి.కృష్ణ, నాగులపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. రాములు, రుద్రారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర దేవిలు తమ విధులను సక్రమంగా నిర్వహించనందున వారిని విధుల నుండి తొలగించాలని కోరుతూ వికారాబాద్ జిల్లా డీఆర్డీఏ శ్రీనివాస్ కు సిఫారసు చేస్తూ లెటర్ రాయడం జరిగిందని పెద్దేముల్ మండల ఎంపీడీఓ రతన్ సింగ్,ఏపీఓ నర్సింహులు తెలిపారు.

## వృషభల పండలాగు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం, తరుత్తూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామి తిరుణాల మహోత్సవం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి వృషభల బండలాగుడు పోటీలను శుక్రవారం నందికొట్కూరు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం తత్తూరు గ్రామంలో బ్రాహ్మణ అన్నదాన సత్రంలో గత సంవత్సరం బ్రాహ్మణ సంఘం వారి కోరిక మేరకు ఈ సంవత్సరం అన్నదాన సత్రంలో శాసనసభ్యులు గిత్త జయ సూర్య ఉచితంగా బోరు వేయించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బ్రాహ్మణ సంఘస్తులు కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు,మండల నాయకులు, మహిళ నాయకురాలు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం
- సర్పంచ్ ప్రియాంక రాజేందర్



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో కోహీర్ మండలంలోని గురుజువాడ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని,ప్రాధాన్యత క్రమంలో వాటిని గుర్తించి అధిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని గురుజువాడ గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ఆధ్వర్యంలో ప్రారంభించారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తొలగి,ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అనంతరం టెంకాయ కొట్టి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగం పౌల్ దినాకర్, మ్యాతారి నర్సింలు,రెవరెండ్ జి.సమృద్ధి, గ్రామ పెద్దలు,కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ఆరాధనలో ఎమ్మెల్యే గిత్త



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో వేలంగిని మాత చర్చిలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ప్రత్యేక ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న ప్రపంచ శాంతి దూత ఏసుక్రీస్తు బైబిల్లోని ఏసుక్రీస్తు బోధనను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బైబుల్లో వాగ్దానం చేస్తూ మానవాళికి ప్రేమ, కరుణ, క్షమ శాంతియుత సమాజం కోసం క్రీస్తు చరిత్ర సన్మార్గ జీవనాన్ని ప్రపంచానికి,తెలియచేయడం కోసం శిలువనెక్కి క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజు గుడ్ ఫ్రైడే అన్నారు.ఈ సందర్భంగా క్రీస్తు బోధనలను మననం చేసుకుందాం..సమాజ శాంతికి కృషిచేద్దాం అన్నారు.

## అక్రమ ఇసుక దందాను ఉపేక్షించేది లేదు



- మండలంలో అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత
- మంబాపూర్ గ్రామ శివారులో 2 అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత
- ట్రాక్టర్లు పోలీసు స్టేషన్ కు తరలింపు.. యజమానులపై కేసు నమోదు
- కందనెల్లి గ్రామంలో ఒక ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. యజమానిపై కేసు నమోదు
- ఇసుక అక్రమ దందాపై జిల్లా టాస్క్ ఫోర్స్,పెద్దేముల్ పోలీసుల మెరుపుదాడులు
- అక్రమ ఇసుక దందాపై పెద్దేముల్ మండలంలో నిరంతర నిఘా
- పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ అన్నారు.మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను,కందనెల్లి గ్రామంలో ఒక ట్రాక్టర్ ను జిల్లా టాస్క్ ఫోర్స్,స్థానిక పోలీసులు పట్టుకొని వాహనాల యజమానులపై కేసులు నమోదు చేశారు.స్థానిక ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో గురువారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ తనిఖీల్లో పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లు,అదే విధంగా కందనెల్లి గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నందుకుగాను 3 ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండలంలో అక్రమంగా ఇసుక దందాను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని, నిరంతరం పటిష్టమైన గట్టి నిఘాను పెట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకొంటామని ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు.

## సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేసి అత్యవసర సేవలకు అంతరాయం కల్పించిన వ్యక్తిపై కేసు నమోదు



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి (35) వ్యక్తిగత గొడవల కారణంగా సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ సృష్టించాడు.ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్తత నెలకొనడంతో పాటు 100, 101, 108 అత్యవసర సేవలకు అంతరాయం కలిగింది. పోలీసుల విధులకు కూడా ఆటంకం కలిగించిన ఈ ఘటనపై కానిస్టేబుల్ మహేష్ ఫిర్యాదు మేరకు మోమిన్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు.

**ప్రజలకు హెచ్చరిక**

ఇలాంటి చర్యలు చట్టవిరుద్ధమని, అత్యవసర సేవలకు అంతరాయం కలిగించడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. వ్యక్తిగత సమస్యలను చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా సెల్ టవర్లు ఎక్కడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, పోలీసుల విధులను అడ్డుకోవడం వంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు అని**

ప్రజలు ఇలాంటి సంఘటనలకు దూరంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను అస్సలు సహించబోమని పోలీసులు గట్టిగా హెచ్చరించారు.బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపాడు

## గురుజువడలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం గురుజువాడ గ్రామంలో క్రైస్తవ మతానికి అత్యంత పవిత్రమైన రోజు అయిన గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, యేసు క్రీస్తు శిలువ వేయబడిన సంఘటనను స్మరించుకున్నారు.చర్చిలో పశ్చాత్తాప సేవలు, క్రూసు మార్గం కార్యక్రమాలు నిర్వహించగా,విశ్వాసులు ఉపవాస దీక్షలు పాటించారు.యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ,త్యాగ సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పాస్టర్ జీ .రెవరెండ్ సమృద్ధి తన సందేశంలో పేర్కొన్నారు. "ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన రోజు గుడ్ ఫ్రైడే,యేసు చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రేమ, సహనం, క్షమ గుణాలను అలవర్చుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్‌తో పాటు గ్రామ ప్రజలు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొరంగపల్లిలో ఉత్సాహంగా నిత్యమాల కార్యక్రమం

**మూడవ రోజుకు ఘనంగా కొనసాగింపు**



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మొరంగపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న నిత్యమాల కార్యక్రమం మూడవ రోజుకు చేరుకొని శుక్రవారం నాడు భక్తి భావంతో ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ బిచ్చయ్య, ఎన్కతల గణేష్, చిన్న నర్సింలు, అలాగే అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..నిత్యమాల కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని, ప్రజలలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెరుగుతాయని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం విశేషం..యువకులు చైతన్యాన్ని పెంపొందించుకున్నారు. కార్యక్రమం శాంతి, సౌహార్ద వాతావరణంలో కొనసాగడం గ్రామస్థులకు ఆనందాన్ని కలిగించింది.ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్

**నాలుగు నెలల్లోనే కోటి రూపాయల అభివృద్ధి పనులు**



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఆదర్శ నాయకత్వాన్ని చాటుతున్నారు సర్పంచ్ అంతనోళ్ళ అశోక్. ఎన్నికల సమయంలో గ్రామంలోని ప్రతి ఇంటి పన్ను చెల్లిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, గ్రామసభలో ప్రజలకు చెల్లించిన పన్ను రసీదులను స్వయంగా అందజేశారు. అంతేకాకుండా, పదవిలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే సుమారు ఒక కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులను పూర్తి చేయడం విశేషం. ఇందులో భాగంగా డ్వాక్రా షెడ్, ఆసుపత్రి భవనం, రైతు షెడ్, ప్రాథమిక పాఠశాల అభివృద్ధి, స్కూల్ కాంపౌండ్ వాల్, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు వంటి అనేక పనులను చేపట్టి కొన్నింటిని పూర్తి చేసి, మరికొన్నింటిని ప్రారంభించారు.గ్రామ చరిత్రలోనే ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం ఇదే తొలిసారి అని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల మధ్యలోనే ఉంటూ, ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటున్న నాయకుడిగా అశోక్ ప్రశంసలు అందుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుబాన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ సావిత్రి, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీస్తు కొరకు పరుగు పందెం – ఐక్యతే మన బలం: షడ్రక్ సుధాకర్ పిలుపు




**మోమిన్‌పేట్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మోమిన్‌పేట్ మండలంలో క్రైస్తవ ఐక్యతను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో "క్రీస్తు కొరకు పరుగు పందెం" నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షద్రక్, సుధాకర్ తెలిపారు. మండలంలోని అన్ని డినామినేషన్స్‌కు చెందిన పాస్టర్లు, యువజన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సమాజంలో ఐక్యతే మనకు మేలు చేస్తుందని, క్రీస్తు బోధనలను ఆచరణలో పెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ పరుగు పందెం శనివారం ఉదయం కాస్లాబాద్ గేటు నుంచి మెథడిస్ట్ చర్చి వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు బైబిల్ సందేశాన్ని ఉటంకిస్తూ, "యేసు వైపు చూచుచు మన ముందున్న పరుగు పందెంలో ఓపికతో పరుగెత్తాలి" అని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు పరస్పర సహకారం, సోదరభావం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో వ్యవహరించాలని నిర్వాహకులు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.దారా

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జూపాడు బంగ్లా మండల పరిధిలోని పారుమంచాల వైఎస్ఆర్‌సిపి కార్యకర్త శ్రీనివాసులు కుమారుడు మోహన్ వివాహానికి నందికొట్కూరు ఇన్చార్జి డాక్టర్ ధారా సుధీర్ హజరై నూతన వధువు వరులను అశీర్వధించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రామ్ లో జూపాడు బంగ్లా జడ్పీటీసీ పోచ జగదీశ్వర్ రెడ్డి, కోసికా తరుణ్ కుమార్ రెడ్డి,బీసీ సెల్ అధ్య క్షుడు విజయ్ కుమార్,జుపాడు బంగ్లా మండలి కన్వీనర్ తోకల కృష్ణారెడ్డి,అనిల్ నాయుడు, నాగరత్నం,అంకన్న,అబిద్ బాషా,చిన్న లింగన్న ,పెద్ద లింగన్న, వెంకటేష్,రంగస్వామి గౌడ్, వంశీ ,వెంకటేష్,నడిపన్న,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బిబి పాటిల్ తో కలిసిన నాయకులు విజయ్ మోహన్ రెడ్డి

**బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నుకోవడంతో ప్రత్యేక భేటీ**

**జహిరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇటీవల భారతీయ జనతా పార్టీ అధిష్టానం రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు గాను పార్టీలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే నాయకులకు రాష్ట్ర ప్రత్యేక కార్యవర్గంలో చోటు కల్పించిన విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిధి జాహిరాబాద్ నియోజకవర్గ పరిధిలో భాగమైన మొగుడం పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు పట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం అందరిని ఏకతాటిపైకి తెచ్చి మొగుడం పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ కోసం పెద్దఎత్తున ఓట్లు రాబట్టి ప్రధాన పార్టీలకు సవాలు విసిరిన విషయాన్నీ రాష్ట్ర పార్టీ అదిష్టనం వారికీ తెలంగాణ రాష్ట్ర భారతీయ జనత పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పార్టీ ఉత్తర్వులు జరిచేశారు. ఇదే విషయామై శుక్రవారం నాడు జహిరబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇ సందర్బంగా వారికీ బిబి పాటిల్ శాలువాకప్పి అభినందిస్తు పార్టీ పటిష్టత కోసం కృషి చేసి జాతీయ స్థాయిలో పదవులు పొందాలని,జాహిరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీని అందరిని కలుపుకోపోయి మరింత పటిష్టం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్, మధు చౌహన్, జగన్నాథ్, రవి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నా వంతుగా కృషి చేస్తా

- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎండీ.నసీరోద్దీన్ నియామకం
- వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ కు చెందిన నాయకుడికి కీలక బాధ్యత
- కాంగ్రెస్ పార్టీలో 30 ఏండ్ల దీర్ఘకాల సేవలకు గుర్తింపు
- మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడిగా 5 ఏండ్ల అనుభవం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్‌కు నసీరోద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు
- కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతానని హామీ



గాజీపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ. నసీరోద్దీన్

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గాజీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ.నసీరోద్దీన్ నియామకం అయ్యారు.గత 30 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎండీ.నసీరోద్దీన్,తన కృషి,నిబద్ధతతో కాంగ్రెస్ ఉన్నత నాయకత్వం దృష్టిని ఆకర్షించారు. ఇంతకు ముందు పెద్దేముల్ మండల కోఆప్షన్ సభ్యుడిగా సుమారు 5 సంవత్సరాల పాటు సేవలందించిన ఎండీ.నసీరోద్దీన్, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆయన సాధించిన అనుభవం,పార్టీకి మరింత బలాన్ని ఇస్తుందని నేతలు భావిస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ.నసీరోద్దీన్ మాట్లాడుతూ తనను వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ ఉన్నత నాయకత్వానికి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఇకపై కాంగ్రెస్ పార్టీని వికారాబాద్ జిల్లాలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.పార్టీ కార్యకర్తలతో సమన్వయం సాధిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఎండీ.నసీరోద్దీన్ నియామకం ద్వారా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని,నాయకత్వానికి కొత్త దిశ దొరుకుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.మరోవైపు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నసీరోద్దీన్ నియామకం కావడంతో పెద్దేముల్ మండల కాంగ్రెస్ నేతలు, గాజీపూర్ గ్రామస్తులు, అభిమానులు,స్నేహితులు శ్రేయోభిలాషులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిల్వేర్ పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలం చిల్వర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన పనులను అదనపు కలెక్టర్ నగేష్ గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ శశిధర్ రెడ్డి, కార్యదర్శి లింగప్ప తదితరులు పాల్గొన్నారు.కొత్త భవనంతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

## అమ్మమ్మకు తులాభారం..!

- అందరికీ ఆదర్శంగా మనవాళ్లు
- బర్దిపూర్‌లో ఆసక్తికర సమావేశం
- బంధువులకు విందు భోజనం






**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఈ రోజుల్లో కొంతమంది తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్న ఘటనలు చూస్తున్నాం. మరికొన్ని చోట్ల వృద్ధులపై దాడులు జరిగిన సంఘటనలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ తమ తల్లిదండ్రులను, నాయనమ్మలను, అమ్మమ్మలను ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలు కూడా ఉన్నాయి.సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన గోటూరు సుగుణమ్మ కుమార్తెలు అనిత, శివనాగమ్మ, శశికళ, విశాలాక్షి, వారి కుమారులు ప్రమోద్ కుమార్, సాయినాథ్, ప్రశాంత్ కుమార్, గోపీకృష్ణ, రితేష్, హారిక, కిరణ్ కుమార్, ఉమా, మహేశ్వరి తమ అమ్మమ్మపై ఉన్న అపారమైన ప్రేమతో నాణేలు, పండ్లు, బెల్లంతో తులాభారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మమ్మ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుతూ గ్రామస్తులకు, అతిథులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా పీఠాధిపతులను, వృద్ధులను ఆహ్వానించి ఘనంగా సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం ద్వారా కుటుంబ విలువలు, పెద్దలపై గౌరవం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర రథ యాత్ర మహా జాతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

**పాల్గొన్న సర్పంచ్ కృష్ణ,చైర్మన్ వెంకన్న**







**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో త్రివేణి సంగమంగా కంగ్టి గ్రామంలోని ఎలవెల్లు సిద్దేశ్వర దేవాలయం ఇక్కడ ప్రతి సంవత్సరం సిద్దేశ్వర మహా జాతర జరుగుతుంది ఇక్కడికి కర్ణాటక,మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకుంటారు.రథం ఎలాంటి ఇనుము కానీ మొలలు కానీ వాడకుండా 108 కర్రలతో ఐదంతస్తుల రథాన్ని తయారు చేస్తారు.బుధవారం నాడు రథానికి శిఖరం సమకూర్చి శుక్రం వారం ఉదయం 6 గంటలకు అగ్నిగుండం కార్యక్రమం నిర్వహిస్తారు అంతకు ముందు సిద్దేశ్వర మఠం నుండి సిద్దేశ్వర భారీ ఊరేగింపులో రథం వద్దకు చేరుకుంటుంది అదే రోజు సాయంత్రం 5;గంటలకు రథ యాత్ర ప్రారంభించబడుతుంది.అక్కడినుంచి ఒక కిలోమీటర్ దూరంలోని సిద్దేశ్వర గుడికి చేరుకొని పూజ నిర్వహిస్తారు.రథ యాత్ర భక్తులు తోసుకుంటూ వెళ్తారు మరుసటి రోజు శనివారం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు వివిధ ప్రాంతాల నుంచి మల్ల యోధులు పాల్గొంటారు.ఈ విధంగా పూర్వం నుంచి అయా ఆచారాల ప్రకారం ఈ మహ జాతర కొనసాగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ మరియు గ్రామ సర్పంచ్ తెలిపారు కాబట్టి ఈ మహ జతరకు అందరూ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని సిద్దేశ్వర స్వామి నీ దర్శించి మీ కోరికలు తీర్చుకోవాలని కోరారు.





## సంక్షేమల వసతులపై కలెక్టర్ దృష్టి

- హాస్టళ్లలో మెనూ వసతులపై తనిఖీలు అవసరం
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల పనితీరును మరింత మెరుగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ శాఖ పనితీరు తగిన స్థాయిలో ఉన్నప్పటికీ, బీసీ వెల్ఫేర్ శాఖ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో మెనూ వివరాలతో పెద్ద హోర్డింగ్‌లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంక్షేమ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, హాస్టళ్లలో నివసిస్తున్న పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి, మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార నాణ్యత, వార్డెన్ల పనితీరు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించిన సమీక్షలో కొన్ని హాస్టళ్లు అత్యల్ప సానుకూలత సాధించగా, మరికొన్ని హాస్టళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వెల్లడైందన్నారు. మంచి పనితీరు కనబరిచిన హాస్టళ్లను అభినందిస్తూ, తక్కువ పనితీరు కనబరిచిన హాస్టళ్ల వార్డెన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" లక్ష్యంతో ప్రతి హాస్టల్ మరియు ప్రభుత్వ సంస్థలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ, చెత్త వర్గీకరణ కోసం గ్రీన్, బ్లూ, రెడ్ బిన్‌ల ఏర్పాటు, పొడి చెత్త ద్వారా ఆదాయం సాధించడం వంటి చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. హాస్టల్ ప్రాంగణాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, త్రాగునీరు, పారిశుధ్యం, ఆహార నాణ్యత, వార్డెన్ అందుబాటు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో ఆర్.ఓ ప్లాంట్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ వసతి గృహాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మా రాజకీయ ప్రస్థానానికి పునాది బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



డా.దారా సుధీ ర్ సర్పంచ్లకు ఘనంగా సన్మానం




**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి రాజకీయ యుద్ధంలో సైనికుడిలా మా కాం డగా ఉండి మాకు రాజకీయ అక్షరాలు నేర్పిన రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అని నియోజకవర్గ పరిధిలోని గ్రామాల సర్పంచులు సిద్ధార్థ రెడ్డి సేవలను కొనియాడారు. శుక్రవారం నందికొట్కూరు సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి బలపరిచిన సర్పంచుల పదవి కాలం విరమణ సందర్భంగా జడ్పిటిసి, ఎంపీటీసీ, పార్టీ కార్యకర్తలు నాయకుల ఘనంగా దృశ్యాలవలతో సన్మానించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఇన్చార్జి డా,,దారా సుధీర్, గ్రామ సర్పంచ్లు, జడ్పిటిసిలు ఎంపీటీసీలు మాట్లాడుతూ..2029లో ఆంధ్ర రాష్ట్రానికి వైఎస్ఆర్సిపి తరపున వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం పాటుపడతాం గెలిపించుకుంటామని డా,,దారా సుధీర్ అన్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో 2021 పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రథమ పౌరునిగా తీర్చిదిద్దినందుకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో వైయస్సార్సీపి నాయకుల ఆదేశాల మేరకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో అధిష్టానం నిర్వహించిన అభ్యర్థులగెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసి మా వంతు కృషితో గ్రామలో వైఎస్ఆర్సిపి జెండా ను ఎగరవేస్తామని గట్టి సంకల్పంతో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కి హామీ ఇచ్చారు. ముఖ్యముగా చట్టసభల్లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గళం వినిపించేందుకు యుద్ధంలో సైనికుల పనిచేస్తామన్నారు.అనంతరం వైఎస్ఆర్సిపి సర్పంచులుగా విరమణ పొందిన సర్పంచులకు డాక్టర్ సుధీర్ దారా ఘనంగా సన్మానించారు. అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్ర రాజధాని చట్టబద్ధతపై ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, నియోజకవర్గ కార్యకర్తలు పార్టీ అభిమానులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పైప్లైన్ లీకేజీలకు మోక్షం ఎప్పుడు

- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం.
- నాగేశ్వరరావు



**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ లో పైప్ లైన్ లీకేజ్ వల్ల కాలనీ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడిందని వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సమస్యలకు మోక్షం ఎప్పుడు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కర్నూల్ రోడ్డు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్ సిపిఎం కొట్టాల్లో నెల రోజుల నుండి పైప్ లైన్ లీకేజ్ అవుతున్న విషయాన్ని కాలనీ ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా పోయి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2009 నుండి కాలనీలో ఇల్లు లేని పేదలు గత్యంతరం లేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని పోవడం తర్వాత కాలనీ సమస్యలు పరిష్కరించడం లేదని వారు ఆరోపించారు, తక్షణమే పైప్ లైన్ లీకేజీని అరికట్టి నీటి సమస్యను పరిష్కరించాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఆయన తెలిపారు రోడ్లు ,కరెంటు, నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు స్వామి నాయుడు కాలనీ ప్రజలు లక్ష్మీదేవి,సుబ్బమ్మ ,పార్వతమ్మ, రత్నమ్మ,రమాదేవి,లక్ష్యం భాయ్, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పరమాసించిన రైల్వే బోర్డు నెంబర్ కాశీనాథ్



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం మండలం సీతానగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య సతీమణి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న రైల్వే బోర్డు మేంబర్ కాశీనాథ్ వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించారు.నేను మీకు అండగా ఉంటానని,అధైర్య పడోద్దని ధైర్యం చెప్పారు. నాయకులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ దేవతకు ఘనంగా బోనాలు

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం పోలేరమ్మ దేవతకు బోనాలు రథము గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి ఆటపాటలతో డబ్బు చప్పుల నడుమ పోలేరమ్మ దేవతకు గోవిందా గోవిందా నామస్మరణతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ ఉత్సవాలు చూడడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.ఆలయ ప్రాంగణం భక్తులతో జన సముద్రమైంది.



Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com